MediaTAR
...Tracking, Analysis & Reportage

| | | | |
|---|---|---|---|
| **PUBLICATION** | Eenadu | **DATE** | 11.02.2019 |
| **EDITION** | Bangalore | **PAGE NO** | 01 & 03 |
| **HEADLINE** | Ultimate aim of Education is not Employment, but Empowerment & Enlightenment, says Honourable Vice President of India, M. Venkaiah Naidu | | |



వర్సిటీ ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కె.సి.రామ్మూర్తి తదితరులు

# విద్యతో సాధికారత

## ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**ఈనాడు డిజిటల్, బెంగళూరు:** విద్యతో ఉపాధి మాత్రమే కాకుండా సాధికారత, వ్యక్తిత్వ వికాసాన్ని సాధించాలని భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. ఆయన ఆదివారం సీఎంఆర్ విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వేదాల సారంతో భారత విద్యా వ్యవస్థ రూపొందింది. సంస్కృతి, జ్ఞానంతో ఏర్పడిన భారత విద్యా వ్యవస్థ విశ్వ గురువుగా ప్రపంచంలో గుర్తింపు పొందింది. చరిత్రాత్మక నేపథ్యం ఉన్న నలంద విశ్వవిద్యాలయం విజ్ఞానాన్ని, తక్షశిల విద్యా సంస్థ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాయి. తొలి విశ్వవిద్యాలయంగా ఏర్పాటైన తక్షశిలలో అప్పట్లోనే వెయ్యి మంది

మిగతా 3లో ▸

# విద్యతో సాధికారత

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు 65 రకాల కోర్సులు చదివారంటే దేశ విద్యా వ్యవస్థ పటిష్టత ఎలాంటిదో అవగతమవుతుందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశంలో లేని విశ్వవిద్యాలయాలు భారత్‌లో ఉన్నాయి. వీటికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తమ పథకాలు, ప్రోత్సాహకాలతో అందరికీ ప్రామాణిక విద్యను అందిస్తున్నాయని కొనియాడారు. ఉన్నత విద్యలోనే కాకుండా ప్రాథమిక విద్యా స్థాయిలోనే ఆ స్థాయి ప్రోత్సాహకాలు ఉండాలని వెంకయ్య నాయుడు అభిలషించారు. ప్రపంచ ఆర్థిక సూచీ మందగిస్తున్నా, భారత ఆర్థిక ప్రగతి వేగంగా పరుగులు పెడుతోందన్న ఆయన ప్రపంచ బ్యాంకు సైతం భారత ఆర్థిక విధానాలను ప్రశంసించినట్లు పేర్కొన్నారు. దేశ ప్రజల్లో 35 ఏళ్ల లోపున్న యువత 65 శాతం ఉండగా, వీరి నైపుణ్యానికి మెరుగులు పెట్టేలా విద్యా సంస్థలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కె.సి.రామ్మూర్తి, నేషనల్ పబ్లిక్ స్కూల్ అధ్యక్షులు డా. కె.పి.గోపాలకృష్ణ, సీఎంఆర్ సమూహ సంస్థల సీఈఓ కె. ఆర్.జయదీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి సంస్థల సేవా పురస్కారాలను ఉపరాష్ట్రపతి ప్రదానం చేశారు.